YBS2-1-TE

# తమ రక్షణ గురించి సందేహించేవారికి నిరీక్షణ - కార్యక్రమం 1

**అనౌన్సర్:** ఈ రోజు the John Ankerberg Show లో తరచుగా అడగబడే ముఖ్య మతపరమైన ప్రశ్న: దేవునితో నిత్యత్వాన్ని గడప గలమని మీకు కచ్చితంగా ఎలా తెలుస్తుంది? అనే దానిని చర్చించనై యున్నాము.

**డా. ఎర్విన్ లట్జెర్. :** చనిపోయిన ఒక నిమిషం తర్వాత మీరు క్రీస్తు యొక్కయూ, పరలోకం యొక్కయూ సౌందర్యాన్నీ, మహిమనూ చూడాలి. లేదా మరొక దాన్ని దేనినో చూస్తారు, అదేమిటనేది మీరు నేడు ఊహించుకోలేరు. దాన్ని గురించి మీరు ఆలోచించినప్పుడు మన మనస్సులో ఉదయించే ముఖ్యమైన ప్రశ్న: "నేను నిత్యత్వాన్ని ఎక్కడ గడుపుతాను?".

**అనౌన్సర్:** ఈ ప్రశ్నలకు జవాబిచ్చేందుకు మన కార్యక్రమములో Dr. Erwin Lutzer యున్నారు. వీరు Chicago, Illinois లోని మూడి మెమోరియల్ సంఘములో సీనియర్ పాష్టరుగా పరిచర్య చేస్తున్నారు. ఈ యన ప్రశ్నలకు జవాబిస్తారు:

మొదట తాము క్రైస్తవులమని చెప్పుకొని ఆ తరువాత జీవితంలో క్రీస్తుపై విశ్వాసాన్ని వదిలివేసిన వారిని గురించి బైబిలు యేమని చెబుతున్నది?

తన పాపాలను ఒప్పుకోకుండా క్రైస్తవుడు మరణిస్తే, దేవుడు అతనికోసం చేసిన క్రియ మొత్తం రద్దవుతుందా?.

ఈరోజు రేపు నిరంతరం, మనం రాక్షనలోనే ఉన్నామని మనకు కచ్చితంగా ఎలా తెలుస్తుంది?

John Ankerberg Showలో ఈ ప్రత్యేక కార్యక్రమానికి మిమ్మును ఆహ్వానిస్తున్నాం.

*****

డా. జాన్ ఆంకర్ బర్గ్: :స్వాగతం. మీకు కచ్చితంగా ఎలా తెలుస్తుందనే అంశాన్ని గురించి చర్చిస్తున్నాం. దేవునితో నిత్యత్వాన్ని గడుపుతామని మీకెలా తెలుస్తుంది? ఆ సంగతి కచ్చితంగా తెలుసుకోవాలని అందరికీ ఆశవుంటుంది. ఔనా? ఎలా అనేదే ప్రశ్న. మనం దేనిని నమ్మాలి? దైవమార్గ మేమిటి? మనం చర్చిస్తున్న ఈ అంశం చాలా ముఖ్యమైనది. Erwin ఈ రోజు మనం, CNN కు చెందినా మాజీ అధిపతి Ted Turner ను గురించి చర్చిస్తున్నాం. అతడు తన వ్యక్తిగత జీవితంలో క్రైస్తవ విశ్వాసాన్ని గురించి కొన్ని విచిత్రంశాలు చెప్పాడు. వాటిని కొంచం వివరించండి.

డా. ఎర్విన్ లట్జెర్. : వార్తా పత్రికల్లో అతడు చెప్పిన మాట, "నేను ఏడెనిమిది సార్లు రక్షణ పొందాను. విశ్వాసం వదులుకోగానే మనసు కుదుట పడింది".

డా. జాన్ ఆంకర్ బర్గ్: :చాలా విచిత్రం.

డా. ఎర్విన్ లట్జెర్. : కనుక, రక్షణ పొందానంటున్న వ్యక్తి ఇక్కడ ఉన్నాడు, క్రైస్తవ కుటుంబంలో పుట్టి పెరిగినా క్రీస్తును అతడు నమ్మలేదు. నేటి మన అంశం విశ్వాసానికి సంబందించినది. "నిత్య రక్షణ" అని మనమంటున్న దానితో ఈమొత్తం అంశం జోడించబడి ఉన్నది. నేను రక్షింప బడినానని చెప్పి ఆ తర్వాత పాపంలో పడే వాళ్ళను మనం ఏంచెయ్యాలి? లేదా, పాపం చేసిన ప్రతీసారీ రక్షణను పోగొట్టుకున్నాననే వ్యక్తినేం చెయ్యాలి? ఇలాంటి సమస్యల నెలా పరిష్కరించాలి? పరిష్కార మార్గాలని తెలుపుతున్నాం.

డా. జాన్ ఆంకర్ బర్గ్: :ఊ, దీనిని చర్చిస్తున్నామంటే మేము వెర్రి వారమని తలంచవచ్చు. ఎందుకంటే, ఆరంభ కాలం నుండీ సంగము ఈ ప్రశ్నతో కుస్తీ పడుతూనే ఉన్నది. ఐనా, చర్చను సాగిస్తాం. ఎందుకంటే,

ప్రజలలో సందేహాలున్నాయి. చర్చ ఈ అంశానికి సంబంధించినది. రక్షింపబడిన తర్వాత పాపం చేసి రక్షణను పోగొట్టుకుంటే, మనం Ted Turner వెళ్తున్న పడవలోనే ప్రయానిస్తున్నాము. Harry Ironside కధను చదవండి.

డా. ఎర్విన్ లట్జేర్. : ఒకతను వచ్చి తానూ "99 సార్లు రక్షణ పొందానని" చెప్పాడని Harry Ironside అన్నాడు. మరొక కదా చెప్పాను. గతంలో ఒకామె మా ఇంటికి వచ్చింది, పాపంచేసిన ప్రతీసారీ, లభించిన రక్షణను పోగొట్టుకుంటామని ఆమె చిన్నపిల్లగా ఉన్నప్పుడు చర్చిలో పాస్టర్లు, భోదకులు బలంగా నూరిపోసారు. ఆఊళ్లో ఒక త్రాగుబోతు ప్రతీ ఆదివారం రక్షింపబడుతుండే వాడు, ఐతే సోమవారం మళ్ళీ త్రాగుడు ప్రారంభం. మళ్ళీ ఆదివారం వచ్చి రక్షణ పొందేవాడు. చివరకు పాస్టరుకు ప్రాణం విసిగిపోయి "ఈ సారి,ల రక్షణ పొందిన వెంటనే తప్పక పరలోకం వెళ్ళేలా తుపాకీతో నిన్ను కాల్చి చంపాలి" అన్నాడు. మళ్ళీ తాగి రక్షణను పోగొట్టుకుంటాడు గనుక, ఇప్పుడే ఇతణ్ణి పట్టుకోవాలి.

డా. జాన్ ఆంకర్ బర్గ్: :దీనిని చూస్తున్న మీలో పలువురు సరిగ్గా ఇదే పరిస్థితిలో ఉన్నారేమో, దీనికి పరిష్కారం చెప్పండి.

డా. ఎర్విన్ లట్జేర్. : ఇప్పుడెం చెయ్యబోతున్నా మంటే, మనమిప్పుడెం చెయ్యాలంటే, John, మొదటిగా లేఖనాలను తెరిచి, నిజమైన విశ్వాసులకు భద్రతా ఉన్నదని చెప్పాలి. ఆ తర్వాత Ted Turner చెప్పిన సంగతుల్ని కూడా చర్చించు కోవాలి. ఎందుకనగా యితడు చెప్పిన ఇతర సంగతులను మనం జాగ్రత్తగా పరిశీలిస్తే- చివరి తీర్పు మన చేతిలో లేకున్నా- ఈ మాటలను బట్టి అతనికి సువార్త అర్ధం కాలేదని తెలుస్తుంది. యేసు సిలువ మరణం లోని అంతరార్ధాన్ని అతడు గ్రహించలేదని గుర్తిస్తున్నాం. ఆచారాల్ని పాటించే వ్యక్తులకు ఇతడొక ఉదాహరణ. ఐతే నిష్ప్రయోజనం. ఈ అంశాన్ని గతవారంలో కూడా కొద్దిగా చర్చించాం.

డా. జాన్ ఆంకర్ బర్గ్: :దీన్ని గురించిన లేఖనాల్ని చూద్దాం.

డా. ఎర్విన్ లట్జేర్. : సరే, క్రీస్తును నిజంగా విశ్వసించిన వారిని గురించి మాట్లాడుకుందాం. రోమా 8 ని చూడండి. దైవ సంకల్పపు గొలుసులో ఇవి విరగని వలయాలు. చూడండి, ప్లాన్ లేకుండా మనం భవనాన్ని నిర్మించము. అదేవిదంగా ఆయన ప్రజలమైన మనల్ని ఒక ప్రణాళిక లేకుండా లోకంలోకి తీసుకొనిరాడు. ఈ సూత్రం ఇతరులకు వర్తిస్తుందో లేదో గాని విశ్వసించిన వారికి మాత్రం తప్పకుండా వర్తిస్తుంది.

రోమా 8:29-30 లో, దేవుడు ఎవరిని ముందుగా ఎరిగెనో, వారు కుమారుని పోలికలో ఉండునట్లు వారిని ముందుగా నిర్ణయించెను. తన కుమారుడు అనేక సహోదరులలో జేష్టుడగునట్లు, ఎవరిని ముందుగా నిర్నయించెనో వారిని పిలిచెను. ఎవరిని పిలిచెనో వారిని నీతిమంతులుగా నిర్ణయించెను. దీన్ని చూడండి, నీతిమంతులుగా తీర్చిన వారిని మహిమ పరచెను. ఆహా ఇది నిజంగా ఆశ్చర్యకరం.

విశ్వసిస్తే దేవుడు మూడు పనుల్ని చేస్తున్నాడు. మొదటిది, వారిని ముందుగా ఎరిగెను. ముందుగానే వారిని ఎరిగిన దానికి మించిన సంగతి. అనగా ఆయనకు వారితో సంబంధమున్నది. ఉదాహరణకు పాతనిబందనలో సకల వంశములలో మిమ్మును మాత్రమే నేను యెరిగియున్నానని దేవుడు ఇశ్రాయేలీయులతో చెప్పాడు (ఆమోసు 3:2). అంటే, దేవునికి ఇతర వంశముల సంగతి తెలియదనుకో కూడదు. నాకు మీతో ఈ సంబంధమున్నదని దేవుడు చెబుతున్నాడు.

దేవుడు ముందుగానే ఎరిగి, ఏర్పరుచుకొని, నిర్ణయించు కుంటాడని మనం చెప్పగలం. ఐతే ఇది కట్టినమైన పదం. కల్పించి చెబుతున్నామని కొందరు తలుస్తారు. లేదు. ఇది బైబిలు మొత్తంలో ఉన్నది. ముందుగానే ఆయన వారిపైన తన ఇష్టాన్ని నిర్ణయిస్తాడు. సర్వేయర్ నగరపు పొలిమేరాల్ని నిర్ణయించినట్లు,"కుమారునితో పోలిక కలవారగునట్లుగా" నిర్ణయిస్తాడు(రోమా 8:29). మనం క్రీస్తులా మారాలని దేవుని కోరిక. గమనించండి

"ఎవరిని ముందుగా నిర్ణయించెనో, వారిని పిలిచెను" (రోమా 8:30). పద్నాలుగేళ్ళ వయసులో క్రీస్తునంగీకరించగా దేవుడు నన్ను పిలిచాడు. మీ సంగతేంటి, జాస్?

డా. జాస్ ఆంకర్ బర్గ్: :ఏడేళ్ళు

డా. ఎర్విస్ లట్జేర్. : ఏడేళ్ళు, సరే. ఏదేమైనా దేవుడు పిలువగా మనం విశ్వసించాము. ఆ తరువాత పిలిచినా వారిని నీతి మంతులుగా తీర్చాడు. ఒక మొత్తం ప్రోగ్రాంను దీనిపై కేటాయించాము. ఎవరిని నీతిమంతులుగా తీర్చేనో- ఇక్కడ అద్భుత వచనం ఉన్నది- వారిని మహిమ పరచెను (రోమా 8:30) అని దేవుడు చెప్పెను. నా మట్టుకైతే మీరు ఇప్పటికే పరలోకంలో ఉన్నారు. నేను ముందుగా ఎరిగిన వారు, వారు నా బిడ్డలు, వారందరూ నా సన్నిదిలో మహిమ పరచబడతారు. ఇలాంటి సంఘటనలలో ఎలాంటి లోపాలు ఉండవు గనుక సందులలోంచి ఎవరూ కింద పడరు. దీని భావమేమంటే, మనం నిజంగా క్రీస్తును విశ్వసించినట్లయితే, నిజమైన విశ్వాసం గురించి తర్వాత చర్చిద్దాం. మనం నిజంగా క్రీస్తును విశ్వసిస్తే రక్షణ పొందగలం. పరలోకానికి చేర్చబడగలం.

గతంలో దేవుడు చేసిన మదటి రెండు పనులు - మనల్ని ముందుగానే ఎరిగి నిర్ణయించాడు. మధ్యలో ఉన్నది పిలుపు దీన్ని మనదరం రక్షణ పొందినప్పుడు అనుభవించగలం. మిగతా రెండు, నీతి - మహిమ - మనల్ని పరలోకానికి చేరుస్తాయి.

డా. జాస్ ఆంకర్ బర్గ్: :"నేను నిర్ణయింపబడినానని ఎలా తెలుస్తుంది?" అని ప్రజలు ఆలోచిస్తున్నారు గనుక ఒక ప్రశ్న అడగాలి.

డా. ఎర్విన్ లట్జర్. : క్రీస్తు వాగ్దానాల ద్వారా ఇది తెలుస్తుంది. ముందుగా నిర్ణయించబడి యేర్పరచ బడటం గురించి బైబిలు చెప్తున్నప్పటికీ- దీన్ని గురించి ఎంతో చెప్తున్నది - దీన్నెక్కువ పట్టించుకో వద్దని నేను చెప్తుంటాను. ఎందుకంటే, మీరు యేర్పరచ బడ్డారో లేదో, నిర్ణయించ బడ్డారో లేదో మీకే తెలిసిపోతుంది. క్రీస్తు వద్దకెళ్తే, ఆయన బిద్దవని నీవు నిరూపించగలవు.

నా వద్దకు వచ్చువారిని యెంత మాత్రమూ బయటకు త్రోసివేయను (యోహాను 6:37) నిత్య జీవము నిత్తును. క్రీస్తు వాగ్దానాలనిది పట్టుకుంటున్నది. మనం ఆ పని చెయ్యాలి. తర్వాత ప్రోగ్రంలో మనలోని అనుమానాల గురించి చర్చించాలనుకుంటున్నాను . నిజమేమిటంటే, నా పైన విశ్వాసముంచుతున్నావా లేక క్రీస్తును మాత్రమె విశ్వసిస్తున్నావా అనేదే ముఖ్యంశం. గతంలో నేనొక ప్రోగ్రంలో చెప్పినట్లు - మనం దేవుని సన్నిధిలోకి ప్రవేశించేందుకు కావలసినదంతా యేసు సిలువ మరణంలో చేసాడని చెప్పిన సంగతిని - మనం విశ్వసిస్తే రక్షణ పొంది ఆ సంగతిని గుర్తిస్తాం.

డా. జాన్ ఆంకర్ బర్గ్: :ఈ ఇదు అంశాలలో, ఈ ఇదు లింకులలో - మీరు చెప్పదలుచుకున్న అంశం- మీరు క్రీస్తు నందు విశ్వాసముంచితే, దేవుడు ఆదికాలంనుండే, దీనినంతటినీ సరిచేసి ఉంచాడనే సంగతిని తెలుసుకోవాలి. క్రీస్తు నంగీకరించినప్పుడు, మీరు స్వయంగా ఆపని చేసినా, దేవుడు దీన్ని చూడగలడు. మీరు క్రీస్తును అంగీకరిస్తే మీరు భద్రత పొంది మహిమ పరచ బడేందుకు పరలోకానికి వెళ్తారని బైబిలు చెప్తున్నది. ఇది వాస్తవం.

డా. ఎర్విన్ లట్జర్. : అంతేకాక మనం క్రీస్తునంగీకరించి నప్పుడు, గతంలో తిరిగి జన్మించడ మంటే ఏమిటో చెప్పుకున్నాం. క్రీస్తు నంగీకరించినప్పుడు పరిశుద్ధాత్మను పొందుతాం. దైవాత్మలో మనం ముద్రించబడి ఉన్నాము. దైవాత్మ ముద్రణ, జాబును పంపించడాన్ని మీరు ఊహించుకోండి. రాజు ఒక జాబు వ్రాశాడు, దానిని

లక్క వేసి, మైనంతో అతికించి తన ముద్ర వేశాడు. తన రాజ ముద్రికా వెలి ఉంగరంతో ముద్రించాడు. లేఖను ఎవరైనా తెరిస్తే తెలిసిపోతుంది, ఎందుకంటె మైనపు ముద్ర విరిగి పగులుతుంది. దీన్ని తెరవాల్సిన వ్యక్తి మాత్రమే తెరవాలి. మనలో కొందరు ప్రజలు, క్రీస్తు నంగీకరించి విమోచన దినమువరకు ఆయన యందు ముద్రించబడి యున్నారు (ఎఫెస్సీ 4:30).

ఇప్పటికే నేను పరలోకంలో ఉన్నాను తెలుసా జాస్? క్రీస్తు యేసు నందు మనలను ఆయనతో కూడా లేపి పరలోకమందు ఆయనతో కూడా కూర్చుండబెట్టెను (ఎఫెస్సీ 2:6). నేను Chattanooga లోని ఒక స్టుడియోలో కూర్చుని ఉండగా నా లాయర్ Los Angeles లోని ఒక కోర్టులో నాతరుపున వాదించి కేసును గెలవడం సాధ్యమే. యేసు మన న్యాయవాదిగా పరలోకంలో మన ప్రతినిధిగా ఉన్నాడు. అందుచేతనే అపోస్తలుడైన పౌలు "దేవునిచే ఏర్పరచబడిన వారిపై నేరము మోపునదెవారు? నీతిమంతులుగా తీర్చు దేవుడే శిక్షవిధించు వాడెవడు? మరణించిన క్రీస్తు. మృతులలో నుండి లేచినవాడు ఆయనే (రోమా 8:33-34). యేసు మన న్యాయవాది". అన్నాడు. ఐతే సాతాను "పాపం చేసిన వ్యక్తి చనిపోతాడు, చనిపోవాల్సిన పాపి ఇక్కడున్నాడు. అతనికి నరకమే" అని చెబుతాడని మనం ఊహించవచ్చు. ఐతే మన ప్రతినిధి, మన న్యాయవాది యైన యేసు తండ్రితో చెబుతున్నది, "తండ్రీ, ఈ వ్యక్తిని పాపం నుండి విడిపించాను అతడి అప్పును చెల్లించాను, అతడికి విడుదల నివ్వండి". తండ్రి అంగీకరించాడు.

చూడండి, ఈ ఉదాహరణ పలుమార్లు వాడబడింది కానీ దీన్ని మరోసారి చెప్తున్నాను. కారును విపరీత వేగంతో నడిపిన వ్యక్తికి వంద డాలర్ల అపరాధం విదించబడింది. జడ్జి ఎదుట నిల్చున్నాడు కానీ అతడివద్ద వంద డాలర్లు లేవు. జడ్జి తన కుర్చీలోనుండి లేచి, అధికార దుస్తుల్ని విడిచి మామూలు దుస్తులు ధరించి, క్రిందికి దిగి వచ్చి నేరస్తుని ప్రక్కన నిల్చున్నాడు. ఇప్పుడు జడ్జి తన జేబులోనుండి వంద డాలర్లను తీసి బల్లపై పెట్టాడు. వెనకెళ్ళి

దుస్తుల్ని ధరించి మళ్ళీ తన కుర్చీలో కూర్చుని, ఆ వంద డాలర్లు తీసుకొని, "అప్పు చెల్లించావు నువ్విక స్వేచ్ఛగా వెళ్లొచన్నాడు". ఇదే సువార్త. దేవుడు వెలచెల్లించ మంటున్నాడు. ఆయన కోరినదాన్ని సమకూరుస్తాడు; తన పరిశుద్ధతను మనం అంగీకరించాలని కోరుతున్నాడు. యేసు సిలువపై మరనించినందున, రక్షణ పూర్తిగా దేవునిదే, నీవు నేనూ క్షమించ బడినాం. దేవునిచే ఏర్పడిన వారిపై నేరము మోపిన దెవరు? నీతిమంతులుగా తీర్చు వాడు దేవుడే (రోమా 8:33). ఇది, లోకంలో సుభవార్త కాకుంటే, మన కిక సుభవార్త ఎక్కడ లభిస్తుంది? ఇదే సువార్త.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :మంచిది, ఇప్పుడు చిన్న విరామం తీసుకుని తిరిగి వచ్చిన తర్వాత కొంచం లోతుగా చర్చించ బోతున్నాం. ఎందుకంటే, ఈ ప్రశ్నలకు జవాబులు లభిస్తేనేగానీ వారికి మనసులో నెమ్మది కలుగదు. పాపాన్ని ఒప్పుకోకుండా నేను చనిపోతే? ఇది ఈ అంశంలో మరో భాగం- "నేను రేపు పాపం చేస్తే ఎలా?". ఈ రోజు దేవుని ప్రేమిస్తూ సేవిన్చాలను కుంటున్నాను. ఐతే రేపు నా పరిస్థితి ఏమిటి? ఈ ప్రశ్నలకు బైబిలు ప్రకారం జవాబులు చెబితేనేగాని, ప్రజలు శాంతించరు. కనుక చూస్తూనే ఉండండి, తిరిగి వచ్చిన తర్వాత జవాబులనిస్తాము.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :మంచిది తిరిగి వచ్చాం. దేవునితో నిత్యత్వాన్ని గడుపుతామని మనకు కచ్ఛితంగా ఎలా తెలుస్తుందనే ముఖ్యమైన అంశాన్ని Erwin Lutzerతో చర్చిస్తున్నాం. ఇక్కడ కొన్ని ఖటిన ప్రశ్నలున్నాయి,Erwin- ప్రజలు రక్షింపబడతారని తెలుసు, ఇది దేవుని ఉచిత వరమని ప్రజలు గ్రహించారు, ఐతే కొండరీ వరాన్ని తీసుకుని వ్యర్ధమైన పనులకు ఉపయోగిస్తుంటారు. కొన్ని ఉదాహరణలున్నాయి. హృదయాన్ని అంచనా వేయలేము, ఐతే అల్ప విశ్వాసులు కొందరు ఇలా చెప్తుండగా గమనించాలి. చూడండి,

Erwin, యేసు క్రీస్తును నేను నిజంగా నమ్ముతున్నాను. ఐతే, మధ్యలో నేను కొన్ని పాపాలను, ఘోరమైన పాపాలు చేసాను, వాటిని నేను ఒప్పుకోలేదు. అనే వారికి మీరేమని చెబుతారు?

డా. ఎర్విన్ లట్జేర్. : జాన్, ఈ అంశాన్ని చర్చించక ముందు కొంచం వెనుకకు వెళ్లి, ప్రస్తుతం కొందరు చెప్తున్నా సమస్యను పరిశీలించదలచాను. "ఇదిగో చూడండి, క్రీస్తు నంగీకరించి పాపంలో జీవించ వచ్చునంటున్నారు". దీన్ని లోతుగా పరిశీలించాలి. ఇద్దరు యువతీ యువకులు ఒకరినొకరు ప్రేమించు కున్నారు, వివాహం కోసం ప్రధానం కూడా జరిగింది. అతడు నమకస్తుడని ఆమెకు తెలుసు, మంచివాడు. అతడు నమ్మకస్తుడు గనుక వారిప్పుడు భార్య భర్తల లాగే ఉన్నారు. అతడు తప్పక నన్ను పెండ్లాడ తాడు కనుక ఊళ్లో అందరితో నేను పాపం చేయవచ్చు నని అంటుందా? అనదు, అననే అనదు. ఆమె అతన్ని ప్రేమిస్తున్నది. అతడు ఆమెను ప్రేమించేందుకు ఇష్టపడ్డాడు. అదేవిధంగా, క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన తర్వాత, "ఓ, పరలోకం వెళ్తాను గనుక పాపలో జీవిస్తాను" అని వారు తలుస్తారా? అతడు అలా తలిస్తే, అతడు క్రీస్తును అంగీకరించనే లేదని గ్రహించాలి.

ఐతే, కృప దుర్వినియోగం చేయబడు తున్నదనుకుంటున్నాను. దీన్ని కొంచం గట్టిగా చెప్తున్నాను వాస్తవ మేమిటంటే, దేవుడు మనలో నాటిన క్రీస్తుపైని కొత్తకోరికను, ప్రేమను, ఆ దైవ స్వభావాన్ని మనం ఎన్నడూ వదలకూడదు. నిజమైన విశ్వాసి యొక్క ప్రధమ లక్షణం ఇదే.

బాల్యంలోని వేధింపుల వలన ఎన్నో సార్లు మానినా మరలా తాగుడులో పడిపోయిన ఒకామే నాకు తెలుసు. ఆమె నిజమైన విశ్వాసి అని నేను నమ్ముతున్నాను, ఎందుకంటే ప్రతీసారీ ఆమె, " ఓ దేవా! నిన్నెంతగానో ప్రేమిస్తున్నాను, ఈ పాపం చేసినందుకు చింతిస్తున్నాను. ఈ అలవాటు మానేందుకు సహాయ పాడమని

ప్రార్థిస్తున్నాను" రక్షింప బడినా పాపంతో అవస్థ పడుతున్న వ్యక్తియొక్క ప్రార్థన ఇది. ఇలాంటి ప్రార్థనకన్నా భిన్నమైనది చేయడమంటే, "మంచిది, క్రీస్తునంగీకరించాను గనుక ఇక అంతా నా ఇష్టమే!" అని చెప్పడం.

డా. జాస్ ఆంకర్ బర్గ్: :మనలో పలువురు, గృహాలలో తల్లిదండ్రుల కటినమైన క్రమశిక్షణలో పెరిగినవారున్నారు, ఇతరులతోటి మన సంబంధం మన ప్రవర్తన పైనే ఆధార పడుతుంది.

డా. ఎర్విస్ లట్జేర్. : ఔను, ఇది పూర్తిగా మరొక అంశం జాస్, ఈ అంశం గురించి పూర్తిగా ఒక ప్రోగ్రాం చేయవచ్చు. మనిషి దురలవాటు మానుకోగానే పాపంనుండి విడుదల పొందడు. ప్రేమించేందుకు, క్రైస్తవ జీవితంలో ఆనందించేందుకు విడుదల పొందుతాడు.

డా. ఎర్విస్ లట్జేర్. : మీరు చెప్పిన మరో అంశాన్ని చర్చించ దలచాను. నిజంగా పాపంచేసిన వాని సంగతేమిటి? వారికి రక్షణ దొరకదా? ఈ ప్రోగ్రంను ఆ చర్చతోనే ప్రారంభించాం. యేసు మాటలను వినండి. మునుపు పౌలు మాటలు విన్నాము ఇప్పుడు యేసు యోహాను 10:27-30 లో చిప్పిన మాటలు "నా గొర్రెలు నా స్వరము వినును. నేను వాటినెరుగుదును. అవి నన్ను వెంబడించును. వాటికి నిత్య జీవమిస్తున్నాను గనుక అవెన్నటికినీ నశింపవు. ఎవడును వాటిని నాయొద్దనుండి అపహరింపడు. వాటిని నాకిచ్చిన నా తండ్రి అందరికంటే గొప్పవాడు. వాటిని నాతండ్రి చేతిలోనుండి ఎవడునూ అపహరింపలేడు. నేనును తండ్రియూ ఏకమై యున్నాము". దీన్ని ఏమంటానో తెలుసా? దీనికి నా ప్రసంగంలో ఐక్యతా హస్తాలని పేరు పెట్టాను. ఇక్కడ తండ్రి హస్తం, కుమారుని హస్తం యేసు క్రీస్తు యొక్క గొర్రెలను పట్టుకొని కాపాడుతున్నవి.

చూడండి, గొర్రెల కాపరియైతే, నేను వంద గొర్రెలను మీకివ్వగా, సాయంత్రం 93 గొర్రెలతో వచ్చారనుకోండి ఇతర గొర్రెల కాపరులు యేమని చెబుతారు. అవి నా గొర్రెలే ఐతే నేను మీతో యేమని చెబుతాను? నువ్వు ఉపయోగంలేని గొర్రెల కాపరివి అంటాను. ఆ గొర్రెలు నిజంగా చాలా మొండితనమున్న గొర్రెలు, మాటి ఇష్ట

ప్రకారం వెళ్ళాయి, దొంగ దారులలోకి వెళ్లాయని చెబుతారు. జాస్, ఇవి మొండి స్వభావపు గొర్రెలనేది ముఖ్యం కాదు. ఆ మొండి గొర్రెలపై నీ దుడ్డుకర్ర ఉపయోగించి వాటినిక్కడకు తీసుకు రమ్మంటాను.

యేసుకు చెందిన ప్రజలు- తండ్రి నుండి కుమారునికి, కుమారుని నుండి తండ్రికి బహుమతిగా ఇవ్వ బడ్డారని బైబిలు చెబుతున్నది రక్షణ పొందిన వీరిని దేవుడు క్రీస్తుకు ఈవిగా ఇచ్చాడు, వీరిలో కొందరు తప్పిపోతారని మనం ఊహించలేము," వారు స్వతంత్రంగా ఆలోచించే ప్రజలు. తిరగబడే స్వభావం గలవారు". రక్షణ పొందిన తర్వా త వారు దేవుని ప్రజలు. ఆయనే వారిని గృహానికి తీసుకొని వస్తారు.

"గొర్రెల్ని ఎవ్వరూ నా తండ్రి చేతిలో నుండి అపహరింపలేరు, ఐతే మనమే తండ్రి చేతిలో నుండి బైటకు రాగలమని" కొందరంటున్నారు. చూడండి ఇది మరింత క్లిష్టమైన అంశం. నిజానికి మనం దేవుని హస్తాల్లో ఉన్నాం. యేసు మాటల్ని గుర్తుకు తెచ్చుకోండి. "మనము క్రీస్తు శరీరమునకు అవయవములమై యున్నాము (ఎఫెసీ్స 5:30)". ఇప్పుడొక పనిచేయ దలచాను, జాస్. క్రీస్తును అంగీకరించిన వారికి భద్రతను ఇవ్వదలచాను.ఐతే క్రీస్తును అంగీకరించామని తలుస్థూ కూడా, ఎన్నడూ అంగీకరించని వారికి హెచ్చరిక ఇవ్వదలిచాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :దీనితో ముగిద్దాం. Erwin, రక్షించే నిజమైన విశ్వాసం గురించి చక్కని ఉదాహరణ చెప్పారు. నెమ్మదిగా దానిని వివరించండి.

**డా. ఎర్విన్ లట్జర్. :** జాస్ దీన్ని చేబుతాను గానీ, దానికి మరో అంశాన్ని జోడిస్తున్నాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :అలాగే

మన మధ్య నివసిస్తున్న క్రైస్తవులు నన్ను తరుచుగా, క్రైస్తవుల సంగతేమిటి? క్రైస్తవులు ఆత్మ హత్య చేసుకోవచ్చునా? అడుగుతుంటారు.

చూడండి ఈ ప్రశ్నకు జవాబు, 'ఔను' చెప్పాలి. నిరాశతో మిషనరీ పొలాలలోనుండి తిరిగి వచ్చి ఆత్మ హత్యలు చేసుకున్న మిషనరీలు నాకు తెలుసు. ఒక బైబిలు కాలేజీ ప్రొఫెసరు ఆత్మ హత్య చేసుకున్నాడు. వారికేమౌతుందని మీరు అడగవచ్చు. వారు పరలోకం వెళ్తారని నమ్ముతున్నాను. మీరు ఆత్మ హత్యలు చేసుకోవచ్చని చెబుతున్నానని తలంచకండి. ఆత్మ హత్య అనేది తాత్కాలిక సమస్యకు శాశ్వత జవాబు. ఇది హత్య, ఓడిపోయిన బ్రతుకు. అలా చేయకండి. నేను ఇప్పుడు చెబుతున్నాను- చాలా మందికి ఈ విషయంలో సలహాలనిచ్చి సహాయపడ్డాను. ఒక రోజున సూర్యుడు మళ్ళీ ఉదయిస్తాడు, ఇలా చేయవద్దన్నాను. ఐతే ఇక్కడ కూడా క్రీస్తు మరణించి తన గొర్రెలను ఇంటికి తీసుకొని వచ్చాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :కొంచం సేపు ఈ అంశంలోనే ఆగుదాము. ఎందుకంటే మీరు చెప్పిన మాటపై పలువురు మెయిల్ పంపిస్తారు. మీరు చెప్పిన మాట నిజమే. సమస్య ఏమిటంటే, ఆత్మ హత్య పాపమని, చట్ట విరోధమనీ చెబితే, దేవుని రాజ్యంలోంచి, హస్తంలోంచి బయటపడతాం. మీకిది ఎలా తెలుసు, ఆత్మ హత్యతో ఎందుకు ఆగారు? అలాగైతే పట్టికకు ఇతర పాపాలను కూడా జోడించ వలసి వస్తుంది కదా? ఈ కార్యక్రమాన్ని చూస్తున్న వ్యక్తి యొక్క పాపాన్ని కూడా గమనించాల్సి వస్తుంది. ఆత్మ హత్య ఘోరమైన పాపం. ఆత్మ హత్య చేసుకున్న వ్యక్తి ఇంకా రక్షణలో ఎలా ఉండగలడు?.

**డా. ఎర్విన్ లట్జేర్. :** అతడు యేసుకు చెందిన వాడు, యేసు తన గొరెల్ని ఇంటికి చేరుస్తాడు. ఐతే దీనిని చూస్తున్న కొందరు ఈ సంగతి చాలా ఘోరమని చెప్పవచ్చు. ఆత్మ హత్య చేసుకో వచ్చునని మీరు తలుస్తున్నారు. వినండి, దీనిని చూస్తున్న మీలో కొందరు క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించవచ్చు. మేము

నిజమైన క్రైస్తవుల్ని గురించి మాట్లాడుతున్నాం. అతడికి ఏం జరుగుతుందో తెలుసునా? అతడొక పాపం చేస్తాడు, కామం పాపం కావచ్చు, ఇతరుల వస్తువుపై ఆశకావచ్చు. గర్వమనే పాపం కావచ్చు. పాపాన్ని ఒప్పుకునే అవకాశం లేకుండా చనిపోబోతున్నాడు. అతడు పరలోకం వెళ్తాడా? ఔను, తప్పకుండా వెళ్తాడు. అతడు విశ్వాసి ఐతే. వేరుగా చెబితే, ఒకడు క్రీస్తును తన రక్షకునిగా అంగీకరిస్తే అప్పుడు క్రీస్తు చట్ట బద్ధంగా నిన్ను పరలోక ద్వారం యొద్దకు చేర్చుతాడు. కనుక దేవుని ప్రజలు గృహాన్ని చేరుతారని నొక్కి చెప్పాలి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** :మనము చివరి ఉదాహరణకు వెళ్ళడానికి ముందు ఒక విషయం గమనించాలి, రక్షణ నిచ్చేది మన సత్క్రియలు కాదు కేవలం యేసు క్రీస్తు చేసిన కార్యమే.

**డా. ఎర్విన్ లట్జెర్. :** జాన్, ఈ అంశంలోనే తాను, ఏడెనిమిది సార్లు రక్షణ పొందానని Ted Turner చెప్పాడు కదా? ఈ విషయాలలో మనం చాలా జాగ్రతగా ఉండాలి. ఇంకా ఏమన్నాడో వినండి. పాప పరిహారార్థ భలిని ఎగతాళి చేస్తూ మాట్లాడాడు. పాప పరిహారార్థ భలిని ఎగతాళి చేస్తూ ఇదంతా విచిత్రంగా ఉన్నదన్నాడు. దాన్ని చదువుతున్నాను.

Ted Turner చెప్పినవేమనగా, "బైబిలును గురించిన అభిప్రాయం ప్రకారం, అందరూ నరకానికి వెళ్తారు . పాపమనే ఆలోచన ఎంతో అసహ్యంగా ఉన్నది. క్రీస్తు రక్తంతో మన పాపాలు కడగ బడెందుకు, శ్రమపడి సిలువపై మరనించాలా?" విచిత్రం కదా? నిజమేమిటంటే అతనికి సువార్త అర్థం కాలేదు, తత్ఫలితంగా, విశ్వసించామనుకుంటున్నారు కనీ, నిజంగా విశ్వసించని పలువురున్నారని చెప్పాలి.

రక్షించే విశ్వాసం గురించిన ఒక ఉదాహరణతో ముగించనా? ఇక్కడొక ఉపమాన కధ ఉన్నది నిజం కధ కాదు, ఉపమాన కధ కొండ కొనన నడుస్తున్నాడు. కాలు జారింది, చెట్టుకు వేలాడుతున్నాడు. తలెత్తి చూస్తే పైన దేవదూత ఉన్నాడు, "నిన్ను రక్షించ గలనని నమ్ముతున్నావా?" అనడిగాడు. దేవదూత బలమైన చేతుల్ని

చూసి , "ఔను, నమ్ముతున్నాను" అన్నాడు. దూత మరలా, "రక్షిస్తానని నమ్ముతున్నావా?" అన్నాడు. అతడు దూత ముఖంపై చిరునవ్వు చూసి "ఔను, రక్షిస్తావని నమ్ముతున్నాను" అన్నాడు.అప్పుడు దూత నేను నిన్ను రక్షిస్తానని నమ్మితే పట్టు వదిలి వెయ్య మన్నాడు.

క్రీస్తు నంగీకరించి నప్పుడు, ఏం చేస్తాం? మన స్వనీతిని వదిలివేస్తాం. మనం నియంత్రించలేని సమస్తాన్నీ వదిలి వేస్తాం. మన ధర్మాన్ని వదిలి వేస్తాం. పర్వాన్ని వదిలి వేస్తాం, మనల్ని రక్షించగల దేవుణ్ణి పట్టుకుంటాం. ఆవిధంగా దేవుని గొర్రెలం అవుతాం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :ప్రియులారా! క్రీస్తు రక్షణను కోరుతున్నారా? అప్పుడు పట్టు వదిలి, రక్షించే పనిని క్రీస్తుకు అప్పగిస్తాం. మీరిప్పుడు వీరితో కలిసి ప్రార్ధన చేయాలని కోరుతున్నాను, Erwin, ఈ ప్రార్ధన నిజంగా చాలా ముఖ్యమైనది.

**డా. ఎర్విన్ లట్జర్. :** చాలా ముఖ్యమైనది. పరలోక మందున్న తండ్రీ, మా కాపరి క్రీస్తును బట్టి నీకు వందనాలు. ఈ కార్యక్రమాన్ని చూస్తున్న ప్రజల కోసం ప్రార్ధిస్తున్నాము. వీరికి ప్రార్ధించే సామర్ధ్యానివ్వండి. "దేవా! నేను ఘోరపాపిని. యేసు సిలువ మరణాన్ని బట్టి వందనాలు. యేసు నాకు మారుగా మరణించి నందున, ఆయన్ను నా రక్షకునిగా అంగీకరిస్తున్నాను. విశ్వాసముతో ఆయనను పొందుకొనుచున్నాను." ప్రభువా ప్రార్ధించిన వారినందరినీ విశ్వాసములో స్థిరపడు నమ్మిక అనుగ్రహించండి. యేసు నామమున అడుగుతున్నాము. ఆమెన్!.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :వచ్చే వారం దీనిని కొనసాగిస్తాం. ఎందుకంటే ప్రజల మనసులలో ఈ అంశాన్ని గురించి అనేక ప్రశ్నలున్నాయి. అంశం పేరు : కచ్చితముగా రక్షించ బడటం.

**డా. ఎర్విన్ లట్జేర్. :** బైబిలు బోధకురాలు ఒకామె సందేహంతో ఎన్నో బాధలుపడి, కష్టపడిన కధను చెప్పబోతున్నాను. ఈ సందేహాన్ని జయించి, నేను తప్పక పరలోకం వెళ్తానని చెప్పగలిగే స్థాయికి మీరు ఎలా చేరుకుంటారు?

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** :కొందరు గొప్ప విశ్వాసులను గురించి ఇప్పుడు చర్చించబోతున్నాం. పేతురు, బాప్తీస్మ మిచ్చు యోహాను, ఇతరులు- అనుమానంతో శ్రమపడిన వీరిని గురించి చర్చిద్దాం. సందేహంతోనే క్రస్తవునిగా ఉండవచ్చు. హృదయంలో ఆనందముండేలా వాక్యానుసారంగా సందేహాలను ఎలా తీర్చుకోవాలి? ఇది ముఖ్యాంశం, తప్పక వచ్చేవారం చూడండి.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org